# Nuvvu Naku Manasisthe Lyrics

Song by Timmi | Bhadra | Telugu

---

హో మబ్బులోన దాగి ఉన్న చందమామ
నిన్ను మించే అందముంది చూడవమ్మా
కళ్ళు చూసి కుళ్ళుకోదా కలువభామా
ఆమె ముందు ఎవరైనా నిలవరమ్మా హో

హో ఆకాశం నేలకు వచ్చింది చిరుజల్లుగా మారి నాతోటి చిందులువేసింది
ఆనందం అంచులు దాటింది మరుమల్లెగా మారి నీకోసం పల్లవి పాడింది
నా గుండెలోఈ ఊపిరి నీ పేరునే అడిగింది
నా కళ్ళలోఈ కాంతిని నువ్వేనని తెలిపింది
పరిచయం ఎరుగని తొలితొలి వయసుని తెలిసి మనసుపడని
నువ్వు నాకు మనసిస్తే నిను చేరుకుంటా హోహో
మరి కొంత చనువిస్తే నీ సొంతమౌతా హో హో
ఆకాశం నేలకు వచ్చింది చిరుజల్లుగా మారి నాతోటి చిందులువేసింది

నిన్ను చూసిన నిమిషంలోఅద్దమంటి నా హృదయంలో
అలజడి రేగింది పులకలు రేపింది
ఎంత చెప్పినా వినకుండా ఈరులాగ నా మనసంతా
గలగల పారింది ఉరకలు వేసింది
నీ ఊసులే నాతోఇలా చెప్పిందిలే చిరుగాలి
నాతోమరి రూపుచూప రావే ఇలా ఒకసారి
వివరం అడగక ఎదురుగా నిలబడు కలల తెరలు విడిచి
నువ్వు నాకు మనసిస్తే నిను చేరుకుంటా
మరి కొంత చనువిస్తే నీ సొంతమౌతా
హో ఆకాశం నేలకు వచ్చింది చిరుజల్లుగా మారి నాతోటి చిందులువేసింది

ఏలేలోఏలేలోరామచక్కని కుర్రాడే
ఏమారి విల్లాడోరాసలీలకు వచ్చాడే
పచ్చని పంటల్లోఎన్నోముచ్చట్లాడాడే
చల్లని గుండెల్లోఆడే చిచ్చుని రేపాడే
నాకోసం పుట్టాడోయమ్మ ఈ అల్లరిపాడు
మనసంతా దోచాడోయమ్మ

హో వానవిల్లులోమెరుపంతా నీ ఒంపు సొంపులోగమనించా
తళుకుల చిరునామా నువ్వేలే మైనా
సందెపొద్దులోఎరుపంతా నీ పాలబుగ్గలోచితికంటా
తెలియని బిడియాలే ఒడిగెను నీలోనా
నీ నవ్వుతోఉన్నాంగమే పూజించిలే సుకుమారీ
నీ రాకతోనా జన్మకే వెలుగొచ్చెనే తెలవారీ
ఉరుకుల పరుగుల పరువపు వయసుని చెలియా వెంటపడనీ
నువ్వు నాకు మనసిస్తే నిను చేరుకుంటా
మరి కొంత చనువిస్తే నీ సొంతమౌతా